తొర్రూరు కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయమూర్తిపై తక్షణ చర్యలు తీసుకోవాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజు

తొర్రూరు, నవంబర్ 19: న్యాయమూర్తి సరితపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తొర్రూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం విధులను బహిష్కరించి కోర్టు ఆవరణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే ప్రవీణ్‌రాజు మాట్లాడుతూ.. కొంతకాలంగా తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత న్యాయవాదులపై చూపిస్తున్న అసహజ దురుసు వైఖరిని నిరసిస్తూ విధులను బహిష్కరించినట్లు తెలిపారు. ఈ విషయంపై హైకోర్టులో పోర్టుఫోలియో జస్టిస్ సురేపల్లి నందా, జిల్లా జడ్జి రవీంద్రశర్మను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తిస్తే ఐక్యంగా పోరాటాలు చేస్తామన్నారు. సరితపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీశైలం, వెంకన్న, ఏకాంబ్రం, మధుసూదన్, ప్రేమ్‌చందర్, ముకుందరావు, ఐలోని, లాలు, అశోక్, నాగరాజు, వెంకటేశ్, భాస్కర్, ప్రవీణ్, ఎల్లేశ్, గౌస్, జితేందర్, విజయ, కృపావతి, పల్లవి, శ్రీధర్, సురేందర్, ఆజాద్ పాల్గొన్నారు.

త్వరలోనే హామీలన్నీ నెరవేరుస్తాం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

దంతాలపల్లి: ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

దంతాలపల్లి/మరిపెడ/ గార్ల/ ఇనుగుర్తి/ డోర్నకల్/ నెల్లికుదురు/ మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. దంతాలపల్లిలోని అంబేద్కర్ సెంటర్‌లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ పట్టణంలో ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో ఇందిరాగాంధీ ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేశారని, పేదలు, మహిళల అభ్యున్నతి ప్రత్యేక కృషి చేశారని పేర్కొన్నారు. ఆయా మండలాల్లో పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాత ఉద్యోగం.. మనుమడు విధుల్లో..

- నౌకరు ఒకరిది.. పని చేసేది మరొకరు
- విద్యుత్ సబ్‌స్టేషన్లలో కొనసాగుతున్న వింత బాగోతం
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- భయాందోళనలో మండల ప్రజలు

ముంగిముడుగు సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ప్రైవేట్ వ్యక్తి

నర్సింహులపేట, నవంబర్ 19: ఉద్యోగాలు రాక.. ఉపాధి దొరక్క యువత ఓవైపు ఇబ్బందులు పడుతుంటే.. విశ్రాంత ఉద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి పనులు చేయిస్తున్నారు. ఇక్కడివరకు బాగానే ఉన్న.. విశ్రాంత ఉద్యోగుల స్థానంలో వారి బంధువులు, దగ్గరి వ్యక్తులతో విధులు నిర్వర్తిస్తున్న వైన్యం మండలంలో వెలుగుచూసింది. సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్ల కొరతతో లైన్‌మెన్‌గా రిటైర్డ్ అయిన వారికి ఆపరేటర్‌గా బాధ్యలు అప్పగించారు. అసలే కరెంట్.. అపై విశ్రాంత ఉద్యోగులకు ఆపరేటర్‌గా బాధ్యలు ఇవ్వడంతో వారు విధులు నిర్వహించకుండా వారి బంధువులకు, స్నేహితులకు అప్పగించారు. ప్రైవేట్ వ్యక్తులకు సబ్‌స్టేషన్లు అప్పగించడం, వారి నుంచి ఎలాసీలు తీసుకొని పనులు చేయడం.. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఏవరు? అని మండల ప్రజలు ఆవేదన వక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్దనాగారం, కొమ్ములవంచ, కౌసల్యదేవిపల్లి, ముంగిమడుగు, పడమటిగూడెం గ్రామాల్లో సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఆపరేటర్ల కొరతతో కౌసల్యదేవిపల్లి, ముంగిమడుగు, పడమటిగూడెం గ్రామాల్లోని సబ్ స్టేషన్లలో విశ్రాంత ఉద్యోగులను ఆపరేటర్ల బాధ్యతలు అప్పగించారు. దీంతో ముంగిముడుగులో తాతకు బదులు మనుమడు, పడమటిగూడెం విశ్రాంత లైన్‌మెన్‌కు బదులు మరో వ్యక్తి విధులు నిర్వర్తిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అసలు ఆపరేటర్ల నుంచి ముడుపులు తీసుకొని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విద్యుత్ అధికారుల నుంచే వినబడుతున్నాయి. దీనికి తోడు దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారంలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించాల్సిన వ్యక్తి కొమ్ముల వంచ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వర్తించడం ఏమిటని విద్యుత్ అధికారులు, సిబ్బంది మండిపడుతున్నారు. ఆపరేటన్‌కు కేటాయించిన గదిలో విద్యుత్ సామాన్లు వేయడంతో విధులు నిర్వర్తించే ఆపరేటర్లు బయట కూర్చోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సామగ్రి వేసేందుకు గది కిరాయి సైతం జేబులో వేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాణాలతో చెలగటం అడుతున్న వ్యక్తులపై జిల్లా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం జరగక ముందే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వరి కొయ్యలను కాల్చొద్దు : ఏవోలు

గార్ల/కేసముద్రం/బయ్యారం, నవంబర్ 19: వరి కొయ్యలను కాల్చొద్దని ఏవో రామారావు అన్నారు. మంగళవారం గార్లలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాల్చితే భూసారం దెబ్బతింటుందని, నత్రజని, భాస్వరం వంటి పోషక విలువలు తగ్గిపోతయని, దీంతో దిగుబడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో కిరణ్, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా వరి కొయ్యలు, ఇతర వ్యర్థాలను తగులపెట్టవద్దని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకుడు అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కేసముద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యర్థాలను కాల్చితో భూమిలోని పోషకాలు, వానపాములు, ఇతర లవణాలు చనిపోతాయని, పంట దిగుబడి తగ్గుతుందన్నారు. కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు రాంబాబు, ప్రభాకర్‌రెడ్డి, ఏవో వెంకన్న, మహేందర్, ఏఈవోలు , ఏసీసీఎస్ సీఈవోలు ఉన్నారు. బయ్యారంలోని పంట పొలాలను ఏవో బానోత్ రాంజీ నాయక్ పరిశీలించి మాట్లాడారు. వరి, మక్కజొన్న పంట అవశేషాలను పొలంలో కాల్చవద్దన్నారు. ఎకరానికి 50 కిలోల ఎస్ఎస్పీ, 10 నుంచి 15 కిలోల యూరియా మక్కజొన్న, వరి పంట కొయ్యలపై చల్లితే నీరు తడిచి డికంపోజింగ్ వేగవంతం చేయాన్నారు. సారవంతమైన భూమిని, ఆహ్లాద వాతావరణానికి కృషి చేయాలన్నారు.

ఫొటోగ్రాఫర్స్ మండల కమిటీ అధ్యక్షుడిగా నరేశ్

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

మరిపెడ, నవంబర్ 19: ఫొటోగ్రాఫర్స్ మరిపెడ మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జాటోత్ సురేశ్, ఉపాధ్యక్షుడిగా బానోత్ రవి, ప్రధాన కార్యదర్శిగా బోడపట్ల లింగన్న, కోశాధికారిగా రేఖా రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కమిటీ బాధ్యులు ప్రకృద్దీన్, రహీమొద్దీన్ మాట్లాడుతూ.. ఈ కమిటీ మూడేళ్లు కొనసాగుతుందనారు. నర్సయ్య, దశరథం, శ్రీకాంత్, అభి, రమేశ్, అర్జున్, మధు, ఉమేశ్ ఉన్నారు.

వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

నెల్లికుదురు, నవంబర్ 19: వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఆలేరు, శ్రీరామగిరి గ్రామాల్లో కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల కోసం ఎలాటి బడ్జెట్ కేటాయించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. నాయకులు వెంకన్న, వీరేశం, వెంకట్రాం, రమేశ్, కృష్ణ, నర్సమ్మ, వెంకటమ్మ, పాపన్న, రామనర్సయ్య, బీరయ్య పాల్గొన్నారు.

డిసెంబర్ 7 వరకు కళాయాత్ర ఉత్సవాలు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు జిల్లాలో కళాయాత్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో సాంస్కృతిక కళాకారులతో ఏర్పాటు చేసిన వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని 18 మండలాల్లో ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. కళాకారులు టీంలుగా ఏర్పడి యాత్ర నిర్వహించాలన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో

డోర్నకల్, నవంబర్ 19: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే ఫామ్స్ భద్రపర్చిన గదిని పరిశీలించారు. ఈ నెల 21నుంచి సర్వే చేసిన ఫారాలను ఆన్‌లైన్ చేసే గది ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి రమణమూర్తి పాల్గొన్నారు.

మందుల పిచికారీలో జాగ్రత్తలు పాటించాలి

మిర్చి తోటను పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: మిర్చి రైతులు క్రిమి సంహారక మందుల పిచికారీ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. మంగళవారం నడివాడ పరిధిలోని మిర్చి తోటలను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఈ సీజన్‌లో మిర్చి తోటకు కోయానోపోర, కొమ్మకుళ్లు వస్తుందని, కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను వారంలో పిచికారీ చేస్తే నివారణ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవో రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి తైక్వాండో'లో విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినికి ప్రశంసాపత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి

నర్సింహులపేట, నవంబర్ 19: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి తైక్వాండోలో ప్రతిభ చాటి బ్రోంజ్‌మెడల్ సాధించడంతో మంగళవారం విద్యార్థిని హెచ్ఎం ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కైత కేజియా ఎస్‌జీఎఫ్ అండర్ 19 విభాగంలో తైక్వాండో స్టేట్‌లెవెల్ కాంపిటీషన్ 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో జరిగిన టోర్నమెంట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ప్రతిభ కనబరిచి బ్రోంజ్ మెడల్ విజేతగా నిలిచినట్లు తెలిపారు.

రైతులకు మందులు అందిస్తున్న జిల్లా పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

కురవి(సీరోలు), నవంబర్ 19: సీరోలు మండలం కాంపెల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పశువైద్యాధికారి బీ కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడదూడలు పుట్టే లింగనిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వైద్యాధికారి టీ రాజేందర్, పీవీసీ కురవి, డాక్టర్ నాగేశ్వర్‌రావు పీవీసీ డోర్నకల్ పశువులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి :యూటీఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

బయ్యారం, నవంబర్ 19: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జీవీ రమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు చేయొద్దని, 1,2 తరగతులను అంగన్‌వాడీలో కలుపవద్దన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. విద్యారంగ బలోపేతానికి, సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ ఒకటిన కురవిలో నిర్వహించనున్న జిల్లా మహాసభలకు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీ భద్రు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జీ వెంకన్న, సీనియర్ నాయకులు జీ బాలునాయక్, ఆర్ వీ ప్రసాద్, వీ వెంకన్న, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

డీఎంహెచ్‌వో మురళీధర్

నెల్లికుదురు, నవంబర్ 19: వైద్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. మంగళవారం ఆలేరులోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్యసేవలు, రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలని, సర్కారు దవాఖానల్లో నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, ఆలేరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థుల అదృశ్యం

వంశీ, సంజయ్ (ఫైల్)

డోర్నకల్, నవంబర్ 19: ఇద్దరు విద్యార్థులు అదృశ్యమైన ఘటన డోర్నకల్‌లో మంగళవారం జరిగింది. సీఐ భూక్యా రాజేశ్ కథనం ప్రకారం. పట్టణానికి చెందిన మంద వంశీ, మారపల్లి సంజయ్ సోమవారం ఉదయం 9గంటలకు పాఠశాలకు వెళ్తున్నామని చెప్పి సాయంత్రమైనా ఇంటికి రాలేదు. వంశీ సెయింట్ అగ్నేష్ హైస్కూల్‌లో 9వ తరగతి, సంజయ్ ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నారు. వంశీ తండ్రి శ్రీనివాస రావు, సంజయ్ తండ్రి భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆచూకీ తెలిసిన వారు డోర్నకల్ సీఐ భూక్యా రాజేశ్ 8712656940, ఎస్సై వంశీధర్ 8712656942 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రూ.6వేల పింఛన్ ఇవ్వాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో దివ్యాంగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అమలు కాని ఎన్నో హామీలను ఇచ్చిందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులకు ప్రతి నెలా పింఛన్ ఇస్తుంటే ప్రగల్భాలు చెప్పి రేవంత్‌రెడ్డి చేతులు ఎత్తేశారని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఆధారమైన పెన్షన్ వెంటనే పెంచి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, యాకూబ్, వెంకన్న పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నవనీత్ ఎంపిక

నవనీత్‌ను అభినందిస్తున్న హెచ్ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు

డోర్నకల్, నవంబర్ 19: మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థి బడేటి నవనీత్ ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-17 విభాగంలో ఎస్‌జీఎఫ్ గేమ్స్‌లో 800 మీటర్ల అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 20 నుంచి 21 వరకు హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మంగళవారం పాఠశాల హెచ్ఎం నరసింహారావు, వ్యయామ ఉపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయులు నవనీత్‌ను అభినందించారు.

'తప్పిపోయిన వ్యక్తి

కుటుంబ సభ్యులతో వెంకన్న(ఫైల్)

నర్సింహులపేట: మండలంలోని అజ్మీరాతండా జీపీకి చెందిన అజ్మీరా వెంకన్న (48) హైదరాబాద్‌లో తప్పిపోయినట్లు మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈనెల 17 న తప్పిపోయాడని, వెంకన్న కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రచయిత్రి సంకెపల్లి కీర్తనరెడ్డి హాజరై మాట్లాడారు. పుస్తకాలు సమాజానికి వెలుతురు ఇస్తాయన్నారు. మన నడవడిక, ఆలోచన విధానం సక్రమ మార్గంలో పయనించడానికి సాధనం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్లు, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేట్ దవాఖానల్లో స్కానింగ్ సెంటర్లను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. దవాఖాన ఆవరణలో, స్కానింగ్ గదిలో లింగ నిర్ధారణ చేయమని బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే ప్రసాద్, అరుణ్, కుమార్ పాల్గొన్నారు.

23న దివ్యాంగులకు ఆటల పోటీలు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న జిల్లాలోని దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ విభాగంలో 10 నుంచి 17 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 18నుంచి 54 సంవత్సరాలు ఉండాలని పేర్కొన్నారు. బాలబాలికలకు విడివిడిగా పోటీలు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 9133415312 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

మరిపెడ, నవంబర్ 19: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, కానీ విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లా సమితీ సభ్యులు అబ్దుల్ రషీద్, వీరేందర్, యాకన్న ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

RENT

★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal
M: 9849987808/8309884828.
NTW-17373

CHANGE OF NAME

I, KANNEBOINA KAVITHA W/o KANNEBOINA KUMARASWAMY R/o H.No. 1-133, Chapala Banda, Mandapalle (Vill), Duggondi (Mdl), Warangal Dist TG, Have Changed my name from KANNEBOINA PADMA To KANNEBOINA KAVITHA and Solemnly Declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బీటీరోడ్డు నిర్మాణంలో జాప్యం

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.50 లక్షలు మంజూరు
- అసంపూర్తిగా రోడ్డు నిర్మాణంతో ఇబ్బంది పడుతున్న రైతులు, తండావాసులు
- రహదారి పూర్తయితే మూడు మండలాలకు సాఫీగా రాకపోకలు

మట్టి, కంకర తేలి అసంపూర్తిగా ఉన్న రాముతండా - రాంపురం బీటీ రోడ్డు

డోర్నకల్, నవంబర్ 19 : అసంపూర్తి రోడ్డు నిర్మాణ పనులతో తండాప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీ రాజ్ శాఖ నుంచి రాముతండా నుంచి రాంపురం బీటీ రోడ్డు వరకు రూ.50లక్షలు మంజూరు చేసింది. మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణం పనులు కొంత వరకు అసంపూర్తిగా ఉన్నాయి. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంలో ప్రస్తుత పాలకులు జాప్యం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో తండాలు, గ్రామాల్లోని రహదారులను అభివృద్ధి చేసింది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తవుతున్నా ఏ ఒక్కచోట కూడా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దాఖలు లేవని ప్రజలు పేర్కొంటున్నారు. డోర్నకల్ మండలం రాముతండా నుంచి గార్ల మండలం రాంపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే డోర్నకల్, గార్ల, బయ్యారం మండలాల ప్రజలకు రాకపోకలు సాఫీగా నడుస్తాయి. కొంతవరకు రోడ్డు పనులు చేయడంతో రోడ్డుపై మట్టి, కంకర రాళ్లు తేలి ఉండడంతో రైతులు, వాహనదారులు, ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. రవాణా సౌకర్యానికి ఆటంకం కలుగుతున్నది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టు పక్కల సుమారుగా 10 తండాల్లో ప్రజల కోరిక మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గతంలో మట్టిరోడ్డు నుంచి వర్షకాలం రైతులు, వాహనద